ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
ఆదివారం 2 మార్చి 2025

నెలవంక కనిపించె..

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు షురూ

7

కన్నీటి కష్టం..


స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎండిన మొక్కజొన్నను చూపుతున్న రైతు వెంకటయ్య

ఆశల తడి ఆవిరి!

ఎండిన వరి.. ఎడ్లకు మేతగా..

భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకన్న అనే రైతు అదేగ్రామంలో చెరువు కింద ఉన్న రెండెకరాల్లో మిర్చి.. అర ఎకరంలో వరి పంట వేశాడు. కానీ కొద్దిరోజులుగా చెరువులో నీరు తగ్గడంతో సాగునీరు సక్రమంగా అందకపోవడంతో వరి పూర్తిగా ఎండిపోయింది. దీంతో ఆవేదన చెందిన ఆ రైతు శనివారం ఇదిగో ఇలా తన ఎడ్లకు మేతగా వదిలేశాడు. ఇక రెండెకరాల్లో వేసిన మిర్చి పంట కూడా చివర దశలో ఉందని, దానికి కూడా సక్రమంగా తడులు అందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని వెంకన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.




వరి పొలంలో మేస్తున్న ఎద్దులు

- ఎండుతున్న యాసంగి పంటలు
- ప్రభుత్వం కేటాయించిన పద్ధతిలో ప్రాజెక్టుల నుంచి అందని నీరు
- దేవాదుల, ఎస్సారెస్పీ ఫేజ్-2 ఆయకట్టు రైతులకు నీటి కష్టాలు
- చెరువులు, కుంటలు, వాగుల పరిధిలోనూ అదే పరిస్థితి
- పశువులకు మేతగా మారుతున్న వరి, మొక్కజొన్న
- సాగునీటి కోసం రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- ఉమ్మడి జిల్లాలో 9,26,459 ఎకరాల్లో పంటల సాగు
- అత్యధికంగా 6.61 లక్షల ఎకరాలకు పైగా సాగయిన వరి

7

ఉమ్మడి జిల్లాలో తీవ్రమవుతున్న సాగునీటి కొరత

అన్నదాతల ఆశలు ఆవిరవుతున్నాయి. ఎన్నో ఆశలతో సాగుచేసిన యాసంగి పంటలు చివరి తడి అందక ఎండుతున్నాయి. కళ్లెదుటే తమ ఆశల సాగు ధ్వంసమవుతుండటాన్ని చూస్తున్న రైతుల కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. సాగునీరిచ్చి పంటలను కాపాడాలని ఆ కర్షకుల కాళ్లు ఆందోళనల బాట పడుతున్నాయి. తమను ఆదుకునే వారే లేరా అటూ ఆ గొంతులు నినదిస్తున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు, బోర్లలో నీళ్లు అడగంటుతుండగా.. ఉమ్మడి జిల్లా రైతులకు వరప్రదాయినిగా భావించే దేవాదుల, ఎస్సారెస్పీ కాల్వల నుంచి ఆశించిన స్థాయిలో నీరందక పచ్చని భూములు బీటలు వారుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్


సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

సీఎం సార్.. థాంక్యూ

- రేవంత్‌ను కలిసిన ఓరుగల్లు ఎమ్మెల్యేలు, ఎంపీలు
- ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్ పట్ల కృతజ్ఞతలు తెలిపిన నేతలు
- బడ్జెట్‌లో నగరాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

వరంగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేవంత్‌ను వరంగల్ పశ్చిమ, స్టేషన్‌ఘనపూర్, వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, మురళీనాయక్ వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, బలరాంనాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు మంజూరు చేయించేందుకు కృషి చేసిన రేవంత్‌రెడ్డికి ధన్యావాదాలు తెలిపారు. వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చారని, వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు చూపిస్తున్న చొరవ చూపుతున్నారని వారు సీఎం వద్ద ప్రస్తావించారు. అలాగే ఈ నెలలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి మొదటి విడతలో రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని, అలా ఇతర అభివృద్ధి పనులకు కూడా మరిన్ని నిధులు ఇవ్వాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


మ్యూజికల్ నైట్‌లో కేరింతలు కొడుతున్న విద్యార్థులు, పాటలతో అలరించిన సినీ నేపథ్యగాయని గీతామాధురి

హుషారెత్తించేలా..

- రెండో రోజూ సందడిగా వసంతోత్సవం
- లలిత కళల సమాహారంగా సాగిన ఈవెంట్లు
- పలు విభాగాల్లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థులు
- మినీ భారతాన్ని తలపించిన నిట్ క్యాంపస్
- విద్యార్థులను ఉర్రూతలూగించిన కార్యక్రమాలు

వివరాలు 7వ పేజీలో

భార్య పన్నాగానికి బలైన సుమంత్ రెడ్డి

- హత్యాయత్నానికి గురైన వైద్యుడు.. చికిత్స పొందుతూ మృతి
- వారం రోజులుగా మృత్యువుతో పోరాడి తుదిశ్వాస
- పరాయి వ్యక్తి మోజులో భర్తనే కడతేర్చిన భార్య
- ప్రియుడు, అతడి స్నేహితుడితో కలిసి ఘాతుకం
- ఇప్పటికే కటకటాల పాలైన నిందితులు

6


డాక్టర్ గాదె సుమంత్ రెడ్డి (ఫైల్)

ఆ ఘనత మాదే.. కాదు మాదే..


మామునూరు వద్ద కాంగ్రెస్, బీజేపీ నాయకుల నినాదాలు

- మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో గలాటా
- ప్రతిపాదిత స్థలం వద్ద కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ సంబురాలు
- కార్యకర్తల మధ్య తోపులాట.. స్వల్ప ఉద్రిక్తత

6


దూపకుంటలో పర్యటిస్తున్న బల్దియా కమిషనర్

త్వరితగతిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పరిశీలించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంతో పాటు విలీన గ్రామాలలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా జరగాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి 40వ డివిజన్ ఉర్సు, ప్రగతినగర్ కాలనీ, 43వ డివిజన్ దూపకుంట ప్రాంతాల్లో శనివారం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు పరిశీలన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. 150 ఎల్‌ఆర్‌ఎస్‌కు అర్హత పొందిన వారిని గుర్తించి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. జూనియర్ అసిస్టెంట్లు రోజు 30 మందిని దరఖాస్తులు చేసుకున్న భూ యజమానులకు కలిసి ఎల్‌ఆర్‌ఎస్ గుర్తించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఏసీపీ ఇర్షాద్, టీపీ ఎస్‌లు అనిల్, నవీన్‌లు పాల్గొన్నారు.



ఉద్యోగాలకు ఎంపికైన కేయూ వ్యాయామ కళాశాల విద్యార్థులు

ప్రాంగణ నియామకాల్లో కేయూ విద్యార్థుల ఎంపిక

ఏటా రూ. 3 లక్షల వేతనం

కేయూ క్యాంపస్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : కేయూ వ్యాయమ కళా శాల బీపీఈడీ విద్యార్థులు బెంగళూరు స్పోర్ట్స్ విలేజ్‌లో ఉద్యోగాలు సాధించారు. ఈ మేరకు బెంగళూరు స్పోర్ట్స్ విలే జ్ బాధ్యులు రాత పరీక్షలు, మౌఖిక పరీక్షలు నిర్వహించి 8 మందిని ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్ తెలిపారు. నాల్గవ సెమిస్టర్ అనంతరం ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్, బెంగళూరులోని స్పోర్ట్స్ విలేజ్ పాఠశాలలో పని చేస్తారని తెలిపారు. వీరికి ఏటా రూ. 3 లక్షల వేతనం చెల్లిస్తారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది స్పోర్ట్స్ విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని స్పోర్ట్స్ విలేజ్ పాఠశాల నిర్వహకులు నాగబాబు, రాజన్, శ్వేతలు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, ప్రసాద్ అభినందనలు తెలిపారు.

దివ్యాంగులకు యూడీఐడీ నంబర్‌ను కేటాయించాలి

సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

జనగామ రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు యూడీఐడీ నంబరును కేటాయించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. హైద రాబాద్ నుంచి శనివారం సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై జిల్లా కలెక్టర్లతో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జనగామ కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వా న్‌బాషా పాల్గొన్నారు. దేవరాజన్ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫి కెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. సదరం సర్టిఫికెట్, ఇతర వివరాలను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. డీఆర్‌డీవో వసంత, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అధికారులు

సందడిగా జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

- ప్రారంభించిన కేయూ రిజిస్ట్రార్ రాంచంద్రయ్య
- ఉమ్మడి జిల్లా నుంచి పాల్గొన్న 22 జట్లు

వరంగల్ స్పోర్ట్స్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : దివంగత మూల వెంక టరెడ్డి స్మారకార్థం హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఓపెన్ టూ ఆల్ వాలీ బాల్ పోటీలు సందడిగా ప్రారంభమయ్యాయి. శనివారం హనుమకొండ జేఎన్ఎస్‌లోని వాలీబాల్ కోర్టులో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడా పోటీలను కేయూ రిజిస్ట్రార్ రాంచంద్రయ్య ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూల వెంకటరెడ్డి వాలీబాల్ క్రీడల్లో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. క్రీడా పోటీల నిర్వహకుడు, ఏసీపీ (సీఎస్‌బీ) జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ...రెండు రోజులు పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఈ టోర్నీలో మొత్తం 22జట్లు పాల్గొంటాయని తెలిపారు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.20వేలు, ద్వితీయ స్థానం, రూ.15 వేలు, తృతీయ స్థానం రూ.10వేలు, చతుర్థ స్థానంలో గెలుపొందిన జట్టుకు రూ. 5వేల నగదు పారితోషకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా వాలీబాల్ మాజీ కెప్టెన్ కన్నా వెంకటనారాయణ, ఏసీపీ కే. నాగయ్య, పీడీ బొబ్బిలి వెంకటరెడ్డి, నేతాజీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పిండి విజయ్‌కుమార్, సభ్యులు టి. నర్సింహం, దినేష్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న రాంచంద్రయ్య

భార్య పన్నాగానికి బలైన సుమంత్‌రెడ్డి

- హత్యాయత్నానికి గురైన వైద్యుడు.. చికిత్స పొందుతూ మృతి
- వారం రోజులుగా మృత్యువుతో పోరాడి తుదిశ్వాస
- పరాయి వ్యక్తి మోజులో భర్తనే కడతేర్చిన భార్య
- ప్రియుడు, అతడి స్నేహితుడితో కలిసి ఘాతుకం
- ఇప్పటికే కటకటాల పాలైన నిందితులు

కరీమాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్తను హతమార్చాలని భార్య పన్నిన పన్నాగానికి వైద్యుడు గాదె సుమంత్‌రెడ్డి (37) బలయ్యారు. వారం రోజులుగా మృత్యువుతో పోరాడుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. అయితే హత్యాయత్నానికి పన్నాగం పన్నిన వైద్యుడి భార్య ఫ్లోరా మరియ, ఆమె ప్రియుడు శామ్యూల్, వీరికి సహకరించిన ఓ ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ ఇప్పటికే కటకటాల పాలైన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా సంచలన రేపిన ఈ ఘటన వివరాల్లోకి వెళితే..

వరంగల్ నగరంలోని హంటర్‌రోడ్ ప్రాంతానికి చెందిన గాదె సుమంత్‌రెడ్డికి నగరంలోని ఫ్లోరా మరియాతో 2016లో ప్రేమవివాహం జరిగింది. 2018లో సంగారెడ్డిలో ఉంటున్న సుమంత్‌రెడ్డి బంధువులకు విద్యా సంస్థలు ఉండగా వాటిని చూసుకోవడం కోసం వైద్యుడు సుమంత్‌రెడ్డి అతని భార్య ఫ్లోరా మరియాతో సంగారెడ్డికి వెళ్లి అక్కడే నివాసం ఉన్నారు. సుమంత్‌రెడ్డి సంగారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంట్రాక్టు పద్ధతిలో మెడికల్ అధికారిగా పని చేస్తుండగా, అతడి భార్య ఫ్లోరా మరియ ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పని చేస్తుంది. ఫ్లోరామరియ అధిక బరువు కారణంగా బరువు తగ్గడం కోసం సంగారెడ్డిలోని సిద్దు జిమ్ సెంటర్‌కి వెళ్తుండేది. ఈ క్రమంలో ఆ జిమ్ సెంటర్‌లో కోచ్‌గా పనిచేస్తున్న సంగారెడ్డి జిల్లా కొండాపూర్, ఆదర్శ కాలనికి చెందిన ఏర్రోళ్ల శామ్యూల్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ఫ్లోరా మరియ, శామ్యూల్ ఇద్దరి మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ విషయం తెలుసుకున్న వైద్యుడు సుమంత్‌రెడ్డి తన భార్య ఫ్లోరాను మందలించడంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. అక్రమ సంబంధంతో దంపతుల మధ్య జరుగుతున్న గొడవల కారణంగా సుమంత్‌రెడ్డి తన భార్య ఫ్లోరా మరియాను తీసుకొని వరంగల్ నగరానికి మకాం మార్చాడు. తన భార్య అక్రమ సంబంధానికి అడ్డుకట్ట వేయాలని సంగారెడ్డి నుంచి వరంగల్ నగరానికి షిఫ్ట్ అయ్యాడు. 2019లో ఫ్లోరా మరియ ప్రభుత్వ లెక్చరర్‌గా ఉద్యోగం పొంది ప్రస్తుతం నగరంలోని రంగశాయిపేట సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుంది. వైద్యుడు సుమంత్‌రెడ్డి ఖాజీపేటలో ప్రైవేటు క్లినిక్ నడుపుకుంటూ ప్రతిరోజూ ఉదయం వెళ్లి రాత్రి హంటర్ రోడ్‌లో గల తన ఇంటికి వస్తుండేవాడు.

పద్ధతి మార్చుకోని ఫ్లోరా

వైద్యుడు సుమంత్‌రెడ్డి ఎంత మందలించిన తన భార్య ఫ్లోరా మరియ పద్ధతి మార్చుకోకుండా సంగారెడ్డి జిమ్ సెంటర్‌లో పరిచయమైన శామ్యూల్‌తో తరచూ ఫోన్‌లు మాట్లాడటం, వీడియోకాల్స్ చేసుకోవడం, తన భర్త సుమంత్‌రెడ్డి ఇంట్లో లేని సమయంలో శామ్యూల్‌ని ఇంటికి పిలిపించుకొని అతనితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుంది. తన భార్య పద్ధతి మార్చుకోకపోగా అక్రమ సంబంధాన్ని కొనసాగించడం పట్ల సుమంత్‌రెడ్డి భార్య ఫ్లోరాను మందలించేవాడు. దీంతో తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న సుమంత్‌రెడ్డిని అడ్డు తొలగించాలని భార్య ఫ్లోరామరియా ప్రియుడు శామ్యూల్‌తో కలిసి పథకం పన్నింది. ఎలాగైన సుమంత్‌రెడ్డిని చంపాలని ఇద్దరూ నిర్ణయించుకున్నారు.



సుమంత్‌రెడ్డి, ఫ్లోరా మరియల పెళ్లి నాటి ఫోటో

భర్తనే చంపాలని పథకం పన్నిన భార్య

జీవితాంతం ఒకరికి ఒకరం తోడు నీడగా కలసి బ్రతుకుతామని పెళ్లి ప్రమాణాలను చేసిన భర్తను చంపాలని పక్కా ప్లాన్ చేసింది ఫ్లోరా మరియా. భర్తను చంపాలనే పథకం వేసిన భార్య ఫ్లోరా మరియ తన భర్త కదలికలను ప్రియుడు శామ్యూల్‌కు తెలియజేసింది. ప్రియురాలు చెప్పిన విధంగానే శామ్యూల్ తన ప్రేయసి ఫ్లోరామరియాలు కలిసి డాక్టర్‌ను చంపాలనుకున్న విషయాన్ని సైబరాబాద్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శామ్యూల్ స్నేహితుడు మంచుకూరి రాజ్‌కుమార్‌కు చెప్పాడు. ఇందుకు గాను రాజ్‌కుమార్‌కు సంగారెడ్డిలో నూతన గృహాన్ని కట్టిస్తానని ఆశచూపాడు. ఈ ఒప్పందానికి సరేనన్న రాజ్‌కుమార్ మూడు రోజుల పాటు తన విధులకు సెలవుపెట్టి శామ్యూల్‌లో ఉంటూ హత్యాయత్నానికి ప్రణాళికలు రచించారు. 15 రోజుల క్రితం ఫ్లోరా మరియ శామ్యూల్ అకౌంట్‌కు ఫోన్ పే ద్వారా రూ.1లక్ష రూపాయలు ఇవ్వగా శామ్యూల్ ఈ డబ్బులో రూ.50వేలు రాజ్‌కుమార్‌కు ఇచ్చి మిగిలిన డబ్బుతో 20వ తేదీన సంగారెడ్డిలో ఒక సుత్తెను కొనుగోలు చేసి ఏఆర్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌కు చెందిన రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ పై బయలుదేరి కాజీపేటకు చేరుకున్నారు.

రెక్కీ నిర్వహించిన నిందితులు

ముందుగా వేసుకున్న పథకం ప్రకారం సుమంత్‌రెడ్డిపై హత్యాయత్నం చేసేందుకు శామ్యూల్ అతని స్నేహితుడు రాజ్‌కుమార్‌లు వైద్యుడు సుమంత్‌రెడ్డి ఇంటికి వచ్చే దారిలో రెక్కీ నిర్వహించారు. ఇద్దరు నేరస్థులు సీసీ ఫుటేజీల్లో తమను గుర్తు పట్టకుండా తలకు హెల్మెట్‌లు ధరించి భట్టుపల్లి రోడ్డుపై రెక్కీ నిర్వహించారు. కాజీపేట బైపాస్ రోడ్డు కడిపికొండ, భట్టుపల్లి, అమ్మవారిపేట క్రాస్‌రోడ్డు మీదుగా జనసంచారం లేకుండా, సీసీ కెమెరాలు లేని అనువైన ప్రదేశాన్ని ముందుగానే ఎంచుకున్నారు. ఈ నెల 20న రాత్రి వైద్యుడు సుమంత్‌రెడ్డి తన క్లినిక్‌లో విధులు ముగించుకొని కారులో 9.30 గంటల ప్రాంతంలో భట్టుపల్లి రోడ్డు మీదుగా హంటర్‌రోడ్‌లోని తన ఇంటికి బయలుదేరి వస్తున్నాడు. ఈ క్రమంలో భట్టుపల్లి ఎస్ఆర్ కళాశాల దాటిన తరువాత గల మైసమ్మ గుడి చిన్నబ్రిడ్జి వద్ద డాక్టర్ తన కారువేగాన్ని తగ్గించగానే డాక్టర్ కారును వెంబడిస్తున్న శ్యామ్యూల్, రాజ్‌కుమార్‌లు డాక్టర్ ప్రయాణిస్తున్న కారు వెనుకభాగంలో ఉన్న ఇండికేటర్‌ను సుత్తెతో కొట్టారు. తన కారు వెనుక శబ్దం రావడంతో డాక్టర్ సుమంత్‌రెడ్డి తన కారును ఆపి కారు వెనకాల పగిలిపోయిన ఇండికేటర్‌ను చూస్తున్నాడు. ఇంతలోనే శ్యామ్యూల్ అతని స్నేహితుడు రాజ్‌కుమార్‌లు వెనుక నుంచి వచ్చి డాక్టర్ తలపై సుత్తెతో బలంగా కొట్టడంతో తీవ్ర గాయంతో డాక్టర్ సుమంత్‌రెడ్డి వెంటనే కిందపడిపోయాడు. సుమంత్‌రెడ్డి తలపై పదెపదే సుత్తెతో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై కొన ఊపిరితో రక్తపు మడుగులో పడిఉండగా సుమంత్‌రెడ్డి మృతి చెందాడని భావించిన నిందితులు శామ్యూల్, రాజ్‌కుమార్‌లు అక్కడి నుంచి భట్టుపల్లి రోడ్డు మీదుగా మడికొండ, కాజీపేట వైపుగా ద్విచక్రవాహనంపై పారిపోయారు. వైద్యుడిపై జరిగిన దాడిని గమనించిన స్థానికులు 108 సహాయంతో చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. కాగా తన కుమారుడిపై గుర్తు తెలియని దుండగులు హత్యాయత్నం చేశారంటూ సుమంత్‌రెడ్డి తండ్రి గాదె సుధాకర్ రెడ్డి ఇచ్చిన 20వ తేదీన మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ చేపట్టి దాడికి పాల్పడి తప్పించుకు తిరుగుతున్న నిందితులు ఏర్రోళ్ల శామ్యూల్, గాదె ఫ్లోరా మరియా, మంచుకురి రాజ్‌కుమార్‌లను గుర్తించి కటకటాల వెనక్కి పంపించారు.

తుదిశ్వాస విడిచిన సుమంత్ రెడ్డి

భార్య అరాచకానికి బలై, హత్యాయత్నంతో తీవ్రంగా గాయపడి వారం రోజులుగా చికిత్స పొందుతున్న వైద్యుడు సుమంత్‌రెడ్డి శుక్రవారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచాడు. కాగా సుమంత్‌రెడ్డి మృతదేహానికి శనివారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని అతడి కుటుంబ సభ్యులకు అప్పగించగా అంత్యక్రియల నిమిత్తం సంగారెడ్డికి తరలించినట్లు మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం తెలిపారు. కాగా భార్యచేతిలో మోసపోయి మృతి చెందిన వైద్యుడి పట్ల పలువురు సానుభూతి తెలిపారు.

సహకార సొసైటీ అక్రమాలపై విచారణ

లింగాలఘణపురం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): కళ్లెం ప్రాథమిక సహకార సొసైటీలో అక్రమాలు జరిగాయని ఇటీవల స్థానికులు చేసిన ఫిర్యాదు నేపథ్యంలో శనివారం విచారణాధికారిగా జిల్లా సహకార శాఖ రిజిస్ట్రార్ కోర్నేలియస్ విచారణ జరిపారు. స్థానికులు చేసిన అభియోగాలు సొసైటీ భూముల సంరక్షణ చేయడం లేదని, సమావేశాల నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, రుణాలు మాఫీ అయినవాళ్ల అర్హుల జాబితాను ప్రకటించడం లేదనే అంశాలపై విచారణ నిర్వహించారు. సొసైటీ సమావేశాల నిర్వహణకు సంబంధించిన మినిట్స్ రిజిస్టర్ సీఈవో వద్ద అందుబాటులో లేదని, సంబంధిత చైర్మన్ వద్ద ఉన్నట్లు సీఈవో నుంచి వాంగ్మూలం సేకరించామని ఆ అంశంపై విచారణ పెండింగ్‌లో ఉందని తదుపరి చర్యలపై ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయనున్నట్లు విచారణాధికారి పేర్కొన్నారు.

జాతీయ పోటీలకు గురుకులం బాలికలు ఎంపిక

జఫర్‌గడ్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని టీజీడబ్ల్యూఆర్ బాలికలు షూటింగ్ బాల్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో బాలికల విభాగంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థినులు హెచ్ వర్షిణి, సీహెచ్ అక్షయ, పీ వర్ష, జీ సాత్విక, సీహెచ్ భవాని (9వ తరగతి), బీ ఇందు (8వ తరగతి) ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ వరలక్ష్మి శనివారం తెలిపారు. ఈనెల 2 నుంచి నల్లగొండ జిల్లాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో బాలికలు పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థినులను ప్రిన్సిపాల్, పీఈటీ ఎన్ అనిత, టీచర్లు అభినందించారు.

నేడు కేరళ సాంస్కృతిక వేడుక

హనుమకొండ కల్చరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ వేయిస్తంభాల ఆలయానికి ఆనుకొని ఉన్న కుడా గార్డెన్స్‌లో కేరళ కళాకారుల నృత్యోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్రం డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం యువజన వ్యవహారాలు క్రీడలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్‌చేంజ్ కార్యక్రమాల్లో భాగంగా వరంగల్ నగరంలో పర్యటిస్తున్న కేరళ బృందం తమ సంస్కృతిని, కళారూపాలను తెలియజెప్పేందుకు ఆదివారం సాయంత్రం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బాలికపై అత్యాచారయత్నం

టెక్స్‌టైల్ పార్కులో ఘటన ▸ నిందితుడిపై కేసు నమోదు

గీసుగొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట హవేలి శివారులోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో నాలుగేళ్ల బాలికపై అత్యాచారయత్న ఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. టెక్స్‌టైల్ పార్కులో గణేషా ఎకోటెక్ కంపెనీలో పనిచేసేందుకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన భార్యాభర్తలు నాలుగేళ్ల పాపతో కొద్ది నెలల క్రితం వచ్చారు. వారు కంపెనీ ఆవరణలో నిర్మించిన తాత్కాలిక షెడ్‌లలో ఉంటూ కంపెనీలో పనికి వెళ్లేవారు. కాగా, శుక్రవారం తల్లిదండ్రులు పనిలోకి వెళ్లగా బాలిక ఒంటరిగా ఉన్న సమయంలో అదే కంపెనీలో పనిచేస్తున్న నేపాల్‌కు చెందిన రాజు అనే వ్యక్తి బాలికపై అత్యాచారయత్నం చేశాడు. ఇంటికి వచ్చిన తల్లిదండ్రులు విషయాన్ని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బాలికను వైద్యపరీక్షలకు ఎంజీఎం ఆస్పత్రికి పంపించినట్లు సీఐ మహేందర్ తెలిపారు.

పార్కులో విచ్చలవిడిగా మత్తు పదార్థాల అమ్మకాలు

టెక్స్‌టైల్‌పార్కులో విచ్చలవిడిగా గుడుంబా, గంజాయి వంటి మత్తుపదార్థాలు విచ్చలవిడిగా అమ్ముతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఇటీవల పార్కు పరిసరాల్లో పోలీసులు దాడులు చేయగా గంజాయి చాక్లెట్‌లు లభించాయి. అయితే వేర్వేరు రాష్ట్రాల నుంచి వందమంది వలస కూలీలు వచ్చి టెక్స్‌టైల్‌పార్కులో పనిచేస్తున్నారు. వలస కూలీలు ఎక్కువగా మత్తు పదార్థాలు తీసుకునే అలవాటు ఉండడంతో మత్తు పదార్థాలు అమ్మేవారు చాటుమాటున పరిసర ప్రాంతాల్లోకి వచ్చే విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. గుడుంబా, గుట్కా, అంబర్‌లాంటి విక్రయాలు ఇక్కడ విచ్చలవిడిగా జరుగుతున్నట్లు చెబుతున్నారు. గంజాయి, గుడుంబా మత్తులో అసాంఘీక పనులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి పదవీ కాలం పొడిగింపు

కేయూ క్యాంపస్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి పదవీ కాలాన్ని మరో ఏడాది పొడిగిస్తూ శనివారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను జ్యోతికి కేయూ పరిపాలన భవనంలో కేయూ వీసీ కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం అందచేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జ్యోతిని పలువురు బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

ఆ ఘనత మాదే.. కాదు మాదే

- మామునూరు ఎయిర్ పోర్ట్ విషయంలో గలాటా
- కార్యకర్తల మధ్య తోపులాట.. స్వల్ప ఉద్రిక్తత

మామునూరు, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ వద్ద శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మామునూరు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చింది మా పార్టీ అంటే.. కాదు మా పార్టే అంటూ బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఇరువర్గాల మధ్య తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మామునూరు విమానాశ్రయ పనులకు కేంద్రం అనుమతి ఇవ్వడంతో ప్రధాని మోదీ చిత్ర పటానికి పుష్పాభిషేకం చేసేందుకు ముందుగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ కార్యకర్తలతో కలిసి అక్కడకు వచ్చారు. అదే సమయంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూడా రావడంతో విమా నాశ్రయం సాధించిన ఘనత తమదే అంటే.. కాదు తమదే అంటూ ఇరు పక్షాల నాయకులు వాదోపవాదాలకు దిగారు. దీంతో కొంత సేపు తోపులాట జరిగి అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందు కున్న మామునూరు సీఐ రమేష్, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బందితో ఇరువర్గాలను పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. మరోసారి ఘర్షణలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



మామునూరు వద్ద ఘర్షణ పడుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు

రెండో రోజూ సందడిగా వసంతోత్సవం

» లలిత కళల సమాహారంగా సాగిన ఈవెంట్లు » పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థులు » మినీ భారతాన్ని తలపించిన నిట్ క్యాంపస్ » ఉత్సాహపరిచిన కార్యక్రమాలు



కార్యక్రమానికి హాజరైన మ్యాడ్ సినిమా నటీనటులు



నృత్యం చేస్తున్న విద్యార్థులు



సెల్ఫీ దిగుతున్న విద్యార్థులు

హనుమకొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ నిట్‌లో శనివారం రెండవ రోజు వసంత్సోవ వేడుక (స్ప్రింగ్ స్ప్రీ-2025) అంగరంగ వైభంగా జరిగింది. రోజంతా పలు అంశాల్లో నిర్వహించిన ఈవెంట్లతో నిట్ క్యాంపస్ సందడిగా మారింది. అన్ని ఈవెంట్లలో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంగీత, సాహిత్య, నృత్య, చిత్రలేఖన అంశాల్లోనే కాకుండా సమకాలీన సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలో తెలియచేసే వినూత్న ఈవెంట్లను సైతం నిర్వహించడం ఈ సారి స్ప్రింగ్ ప్రత్యేకత. గత సంవత్సరం నిర్వహించిన స్ప్రింగ్ స్ప్రీలో ప్రదర్శించిన ఈవెంట్ల కన్నా భిన్నంగా మారిన కాలమాన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే, కొత్త ఆలోచనలకు ఊతం ఇచ్చే ఈవెంట్లను ఈ సారి ప్రవేశపెట్టారు. ఒక్కో ఈవెంట్ దేనికదే ప్రత్యేకతను చాటుకున్నది. వరంగల్ నిట్‌తో పాటు దేశవ్యాప్తంగా వివిధ నిట్‌ల నుంచి వచ్చిన విద్యార్థులు ఈవెంట్లలో పాల్గొనేందుకు ఒక్క దగ్గర కొలువుదీరడం క్యాంపస్ మినీ భారతాన్ని తలపింప చేసింది. వేష భాషలు, సంస్కృతీ, సంప్రదాయాలు వేరైనా ఈవెంట్లలో పోటీపడిన తీరు మేరా భారత్ మహాన్ చాటిచెప్పింది.

18 ప్రత్యేక ఈవెంట్లు

వివిధ సాంస్కృతిక, సృజనాత్మకత, మేధో పరీక్షలకు అద్దంపట్టే 18 ప్రత్యేక ఈవెంట్లు ఉదయమే ప్రారంభమయ్యాయి. సాయంత్రం జరిగిన మూడు ప్రధాన కార్యక్రమాలు స్టేడియంను ఉర్రూతలూగించాయి. డైరెక్టర్స్ కట్ ఈ వెంట్‌లో భాగంగా తెలుగు సినిమా మ్యాడ్ స్క్వేర్ చిత్ర బృందం నిట్ క్యాంపస్‌ను సందర్శించింది. విద్యార్థులతో ఇష్టాగోష్టిగా మాట్లాడింది. అనంతరం ప్రముఖ నేపథ్యగాయని గీతా మాధురి తన మధుర గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఇక రాత్రి పొద్దుపోయే వరకు సాగిన కొరియో నైట్ విద్యార్థులను ఆకట్టుకున్నది. పాటలను అనుగుణంగా విద్యార్థులు చిందులు వేశారు. ఉత్సాహంగా కేరింతలు కొట్టారు.

నేటితో ముగియనున్న స్ప్రింగ్ స్ప్రీ

వరంగల్ నిట్‌లో అంగరంగ వైభంగా జరుగుతున్న వసంతోత్సవం (స్ప్రింగ్ స్ప్రీ-2025) ఆదివారం ముగియనున్నది. ముగింపు కార్యక్రమం అంటూ ప్రత్యేకంగా ఏమీ లేకపోయినా సాయంత్రం 6 గంటలకు ఈవెంట్లన్నిటిని ముగిస్తారు. కొత్త ఈవెంట్లతో పాటు శనివారం ప్రారంభమైె ఈవెంట్లలో కొన్ని ఆదివారం కూడా కొనసాగుతాయి. ఉదయం 10 గంటల నుంచే ఈవెంట్లు ప్రారంభమవుతాయి,

మూడో రోజూ ఈవెంట్లు

స్ప్రింగ్ స్ప్రీ మూడవ రోజు (మార్చి 2) నిర్వహించే ఈవెంట్లలో.. నుక్కడ్ నాటక్, ఎస్కేప్ ద గ్రిడ్, పోలరైడ్ ఫోటోగ్రఫీ, హ్యాండ్ ప్రింటింగ్, ఫిల్మ్‌హంట్, ఫిల్మ్‌హౌజ్, రీల్ క్రియేషన్, బ్లిట్జ్ బుల్లెట్ టీం ఎరెనా, ధింక్ డ్రాప్ రివీల్, స్ట్రీట్ ఫోటోగ్రఫీ కాంటెస్ట్, పోటరీ మేకింగ్, క్యూఫ్యాక్టర్ జనరల్ క్విజ్, క్యూఫ్యాక్టర్ మైథాలజీ క్విజ్, బ్లిజ్‌క్లోర్జ్ చెస్ తదితర ఈవెంట్లు ఉంటాయి. ఈ ఈవెంట్లలో పాల్గొని విజేతలైన వారికి నగదు బహుమతులు ఉంటాయి. స్ప్రింగ్ స్ప్రీ చివరి రోజు నిర్వహించే ఫ్యాషన్ పరేడ్ విశేంగా ఆకట్టుకోనున్నది.



హ్యాండ్ ప్రింటింగ్



ఈ ఈవెంట్‌ను గత సంవత్సరంలాగే ఈ సారి కూడా నిర్వహించారు. హ్యాండ్ ప్రింటింగ్ ఒక భావోద్వేగ, మధురజ్ఞాపకాల పోటీ. విద్యార్థులు తమ చేతులకు రంగులను పూసుకొని ఒక తెల్లని వస్త్రం, లేదా దళసరి కాగితంపై ముద్రిస్తారు. అలా పడిన చేతి అచ్చులను కొద్ది సేపు ఆరనిస్తారు. దాని క్రింద తమ పేరు చిరునామ రాస్తారు. అనంతరం పోటీలో పాల్గొన్న తోటి విద్యార్థులు పరస్పరం మార్పిడి చేసుకుంటారు. దీన్ని ఒక జ్ఞాపకంగా పదిలపరుచుకుంటారు.

తానా..బానా



ఇదొక విశిష్టమైన ఈవెంట్.. మొదటి సారి నిర్వహించారు. ఏక్ భారత్- శ్రేష్ట భారత్ అనే నినాదం ఇతివృత్తంగా నిర్వహించిన ఈ ఈవెంట్ ఒక విధంగా సంప్రదాయాలు, ఆహారం, వస్త్రధారణ, నడవడిక పద్ధతులపై అవగాహన పెంచే ఆట. ఇందులో విద్యార్థులు భారతీయ సంప్రదాయాలు, ఆచార వ్యవహా రాలు ప్రతిబింబించేలా రకరకాల వస్త్రధారణలతో పాల్గొన్నారు. భారతీయ వంటకాలను ప్రదర్శనకు పెట్టారు.

అన్‌సాల్వ్‌డ్..



ఇది నేరపరిశోధనకు సంబంధించిన ఈవెంట్. మర్డర్ మిస్టరీ పోటీ. నేరపరిశోధనలో విద్యార్థులు గూఢచారులుగా మారిన అనుభవాన్ని పొందుతారు. ఒక గదిలో హత్యకు సంబంధించిన ఆనవాళ్లు ఉంటాయి. హంతకులను గుర్తించడానికి అక్కడ దొరికి క్లూస్‌ను డీకోడ్ చేయాల్సి ఉంటుంది. ఎవరు ముందుగా డీ కోడ్ చేస్తారో వారినే విజేతగా ప్రకటిస్తారు.



స్నేక్ అండ్ ల్యాడర్ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు

స్నేక్ అండ్ ల్యాడర్

స్నేక్ అండ్ ల్యాడర్ (పరమ పద సోపానం) ఈవెంట్‌లో కూడా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇళ్లలో పరమపద సోపాన పటం ముందేసుకొని పాము..నిచ్చెన ఆట ఆడుకోవడం చూస్తాం. ఇది కూడా అంతే. కాకపోతే ఈ సోపాన పటం పెద్దదిగా ఉండి ఒక గది అంతా పరుచుకొని ఉంటుంది, ఇక్కడ గవ్వలకు బదులు ఒక క్యూబ్‌తో ఆడుతారు. ఎవరైతే పాము నోట పడకుండా నిచ్చెనలను ఎక్కుతూ పరమపదసోపానం చేరుతారో వారే విజేత.

వేటికవే విభిన్నం.. వినూత్నం

» నిట్‌లో ఆకట్టుకున్న ఈవెంట్లు

» రెండోరోజూ 18 ఈవెంట్ల నిర్వహణ

హనుమకొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ నిట్‌లో వసంతోత్సవంలో రెండోరోజూ 18 ఈవెంట్లను నిర్వహించారు. వేటికవే ప్రత్యేకంగా నిలిచాయి. విద్యార్థుల మేధకు పదును పెట్టాయి. వారిలోని సృజనాత్మకతను వెలికితీశాయి. పోటీతత్వాన్ని పెంచాయి.

పేయింట్ బాల్ షూటింగ్



పేయింట్ బాల్ షూటింగ్ ఈవెంట్

ఇదొక వినూత్న ఈవెంట్. ఈ ఈవెంట్‌లో విద్యార్థులకు కొన్ని టార్గెట్లు ఉంటాయి. వారు ప్రత్యేకంగా తయారు చేసిన గన్స్ ద్వారా ఆ టార్గెట్‌ను పేల్చాలి. లక్ష్యానికి గన్‌లోని పేయింట్ బాల్ బుల్లెట్ తగలగానే టార్గెట్ రంగు మారుతుంది. ఎవరైతే సరిగా టార్గెట్‌ను ఛేదిస్తారో వారే విజేతలు.

కుండల తయారీ



కుండల తయారీ ఈవెంట్‌లో పాల్గొన్న విద్యార్థులు

ప్రతీ సంవత్సరం లాగే ఈ సారి కూడా నిట్ ఆవరణలో కుండల తయారీ పోటీని నిర్వహించారు. ఎవరైతే అందంగా కుండలను తయారు చేస్తారో వారే విజేత. అయితే ఈ పోటీని పర్యవేక్షించేందుకు ఏకంగా కుమ్మరినే నియమించారు. ఆయన క్యాంపస్‌లో ఒక చోట కుండలను తయారు చేయడానికి ఉపయోగించే సారెను, బంక మట్టిని అందుబాటులో ఉంచాడు. కుండలను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు నేర్పారు. తాను చేయడంతో పాటు విద్యార్థులతో కూడా చేయించారు. కుండలను తయారు చేయడం అంత సులభం కాదు. దానికి ఎంతో నైపుణ్యం, నేర్పు, ఓర్పు ఉండాలి. అప్పుడే మనం అనుకున్న రీతిలో వివిధ ఆకారాల్లో కుండలు రూపుదిద్దుకున్నారు. గ్రామీణ వృత్తి అయిన ఈ కుండల తయారీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆర్ట్ థెరపీ



ఆర్ట్ థెరపీ ఈవెంట్

నిట్‌లోని పేయింటింగ్ క్లబ్ ఆధ్వర్యంలో మొదటిసారిగా చిత్రలేఖన పోటీలను నిర్వహించింది. చిత్రలేఖనం ద్వారా భావాలను వ్యక్తీకరించే ఈవెంట్ ఇది. ఇందులో 25 మందికిపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ జబ్బులకు మందుల ద్వారా చికిత్స చేస్తారు. సంగీతం ద్వారా కూడా రోగికి ఉప శమనం కలిగించవచ్చు. లలిత కళల్లో ఒకటైన చిత్రలేఖనం ద్వా రా కూడా చికిత్స చేయవచ్చనే కొత్త అంశాన్ని ఈవెంట్ ఎత్తిచూపింది.

ప్రగతితో పోరాటం..

వేర్లు బయటపడ్డా చిగురిస్తున్న మోడు



అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు ప్రకృతి వనరులు కొన్నిటికి నష్టం జరుగుతుండడం సహజం. డార్విన్ సిద్ధాంతం ప్రకారం 'ప్రకృతిలో ప్రతీ జీవి మనుగడ కోసం పోరాటం' చేస్తుందనడానికి ఈ వృక్షమే నిదర్శనంగా నిలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం రైల్వే అప్ ప్లాట్‌ఫాం వెంట మూడో లైను నిర్మాణంలో భాగంగా మరో ప్లాట్‌ఫాంను కొత్తగా నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో పాత ప్లాట్‌ఫాంను కొంతభాగం తొలగించడంతో అంచున ఉన్న ఓ చెట్టును నరికేశారు. తవ్వకాల్లో ఇలా వేర్లు సహా బయటకొచ్చింది. కానీ ఆ మోడు జవసత్వాలను నింపుకొని మళ్లీ చిగురిస్తోంది. ఇలా ప్రగతితో పోరాటం చేస్తూ ప్రకృతి ప్రేమికులు ఆకర్షిస్తోంది.

- కేసముద్రం, ఆంధ్రజ్యోతి

నెలవంక కనిపించె..

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు షురూ



మహబూబాబాద్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : నెలవంక కనిపించడంతో.. మతసామరస్యం, భక్తిభావానికి ప్రతీకగా నిలిచే ఉపవాసదీక్షల మాసం రంజాన్ ఆదివారం నుంచి ప్రారంభమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముస్లింల ప్రార్థనా స్థలాలైనా.. మస్జిద్‌లను విద్యుత్ దీపాలతో అలంకరించి రంజాన్ ఉపవాస దీక్షల ప్రత్యేక ప్రార్థనలు, సామూహిక ఉపవాస విరమణ కార్యక్రమాలకు సిద్ధం చేశారు. ముస్లిం మతపెద్దలు ప్రత్యేక నమాజ్‌ల కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు. లూనార్ క్యాలెండర్ ప్రకారం మార్చి 2 నుంచి ఉపవాస దీక్షలు ఆరంభమవుతాయని ముస్లింలు విశ్వసించినట్లే శనివారం రాత్రి నెలవంక దర్శనమైంది. దీంతో రాత్రి పూట తరవీహ్ నమాజ్‌లను చేసుకుని ఆదివారం తెల్లవారు జాము నుంచి ఉపవాస దీక్షలను ప్రారంభించుకున్నారు. అంతకు ముందే ముస్లింల హిలాల్ కమిటీ నెలవంక దర్శనం ఎక్కడ జరిగినా, జరగకున్నా.. 2వ తేదీ నుంచి దీక్షలు ప్రారంభించుకోవాలని ప్రకటించింది. కాగా, నెలవంక దర్శనం కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ముస్లింల ప్రార్థన స్థలాలైన మస్జిద్‌లలో రాత్రి ఉపవాస దీక్షల ప్రారంభానికి సూచికగా సైరన్‌లు మోగించారు.

ఆశల తడి ఆవిరి!

» ఉమ్మడి జిల్లాలో తీవ్రమవుతున్న సాగునీటి కొరత

» ఎండుతున్న యాసంగి పంటలు

» ప్రభుత్వం కేటాయించిన పద్ధతిలో ప్రాజెక్టుల నుంచి అందని నీరు

కన్నీటి కష్టం..

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

యాసంగిలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రైతులు వరి, మొక్కజొన్న పంటలను సాగు చేశారు. మొదట్లో సన్న వడ్లకు ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వటంతో ఎక్కువ మంది రైతులు సన్నాలను సాగు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఏ యాసంగి సీజన్‌లో 9,26,459 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేశారు. వీటిలో అత్యధికంగా 6,60,699 ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా, 2,46,802ఎకరాల్లో మొక్కజొన్న పంటను, 18,958 ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారు. వీటితో పాటు మిర్చి, పొగాకు, కందులతో పాటు ఇతర ఉద్యాన పంటలు మరో 2లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయి. అత్యధికంగా జనగామ జిల్లాల్లో వరి పంటను 1,80,400 ఎకరాల్లో సాగు చేయగా, మహబూబాబాద్ జిల్లాలో 1,36,112, హనుమకొండ జిల్లాల్లో 1,23,500ఎకరాల్లో వరి సాగయింది. అయితే ప్రధానంగా వరి, మొక్కజొన్నకు నీటి కొరత తీవ్రంగా ఏర్పడింది. ముదురుతున్న ఎండలతో భూగర్భ జలాలు ఎండిపోవటమే కాకుండా, చెరువులు, కుంటల్లో నీటి జాడలు లేకుండా పోతున్నాయి. దీంతో పంటలకు చివరి తడి అందక రైతులు తల్లడిల్లుతున్నారు. చాలా ప్రాంతాల్లో రైతులు నీళ్ల లేక పంటలను పశువులకు మేతకు వదిలేస్తున్నారు.

ఆదుకోని దేవాదుల నీళ్లు

యాసంగి పంటలకు సాగునీటి కష్టాలు రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. ప్రధానంగా దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఈ యాసంగిలో 1,73,153 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇప్పటి వరకు దేవాదుల ద్వారా 4.965టీఎంసీల నీటినే ఎత్తిపోశారు. ఒక టీఎంసీ 10వేల ఎకరాలకు సాగునీరు అందించిన ఇప్పటి వరకు కేవలం 50వేల టీఎంసీలకే దేవాదుల గోదావరి నీళ్లు అందాయి. ఇంకా లక్ష 23ఎకరాలకు నీళ్ల ఎట్లా అనే ఆందోళనలో రైతులున్నారు. ప్రధానంగా దేవాదుల నీటిపైనే కోటి ఆశలతో జనగామ జిల్లాల్లో రైతులు వరిసాగు చేశారు. దేవాదుల నీళ్లు ఆశించిన స్థాయిలో రైతులకు అందకపోవటంతో స్టేషన్‌ఘనపూర్, లింగాలఘనపూర్, కొడకండ్ల, జనగామ, పాలకుర్తి తదితర మండలాల్లో వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్నగండి, నవాబుపేట, బొమ్మాకూరు, లద్నూరు, చీటకోడూరు, అశ్వరావుపల్లి, వెల్దండి జలాశయాలకు దేవాదుల నీరు చేరితేనే అక్కడి నుంచి కాలువలు, వాగుల ద్వారా నీరు రైతు పంట పొలాలకు చేరాల్సి ఉంది. దేవాదుల నీరు చివరి వరకు అందకపోవటంతో జనగామ జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి. స్టేషన్‌ఘనపూర్ మండలం ఇప్పగూడెం వద్ద 3ఎల్ కెనాల్ ద్వారా 20రోజులుగా గోదావరి జలాలు రాకపోవటంతో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగునీరందించాలని డిమాండ్ చేస్తు ఫిబ్రవరి 27వ తేదీన రైతులు జనగామ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయగా, 28వ తేదీన హుస్నాబాద్ ప్రధాన రహదారిపై రైతులు ధర్నా చేయాల్సి వచ్చింది.

ఎస్సారెస్పీ నీళ్లు అంతంతే..

ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎస్ఆర్ఎస్పీ కింద సుమారు 5లక్షల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎస్సారెస్పీ ఫేజ్-1 కింద 3.61లక్షల ఎకరాలు, ఫేజ్-2 కింద 1.13లక్షల ఎకరాలు సాగవుతున్నాయి. అయితే ఎస్సారెస్పీ ఫేజ్-1 కింద పరకాల, భూపాలపల్లి, ములుగు, నర్సంపేట, డోర్నకల్, మహబూబాద్, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలో యాసంగిలో సుమారు 2లక్షల ఎకరాల ఆయకట్టు సాగవుతోంది. అయితే డీబీఎం-38 కాలువలో నీళ్లు రాకపోవటంతో భూపాలపల్లి జిల్లా రేగొండ, చిట్యాల, టేకుమట్ల మండలాల్లో రైతులు అవస్థలు పడుతున్నారు. ఎస్సారెస్పీ ఫేస్-2 కింద వరంగల్ జిల్లా వర్ధన్నపేటతో పాటు పాలకుర్తి, డోర్నకల్ నియోజకవర్గాలకు సంబంధించి సుమారు 70వేల ఎకరాలకు ఈ యాసంగిలో సాగునీరు అందించాల్సి ఉంది. అయితే గత రెండువారాలుగా ఎస్సారెస్పీ కాలువల నుంచి నీళ్లు రాకపోవటంతో ఈ ప్రాంత రైతులు ఆందోళనకు దిగుతున్నారు. రెండురోజుల క్రితం చింతగట్టులోని ఎస్సారెస్పీ కార్యాలయం ఎదుట ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామ రైతులు ధర్నాకు దిగారు. అలాగే రామప్ప నుంచి పాఖాల, గణపసముద్రం చెరువుల్లోకి గోదావరి నీటిని విడుదల చేయాల్సి ఉంది. అయితే రామప్ప చెరువు కింద 6,780 ఎకరాలు సాగవుతుంది. ప్రస్తుతం చెరువులో 27.7ఫీట్ల వరకే నీళ్లు ఉండటంతో, తాగునీటి అవసరాల దృష్ట్యా సాగు కోసం నీటిని గణపసముద్రంతో పాటు పంటలకు విడుదల చేయటంపై అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అలాగే లక్నవరం సరస్సులో 23.6ఫీట్లే నీళ్లు ఉన్నాయి. ఈ సరస్సు కింద 4,150ఎకరాలు చేస్తున్నారు. పాఖాల సరస్సు కింద 10,500 ఎకరాల్లో పంట సాగు చేస్తుండగా, 21.5ఫీట్ల వరకు నీళ్లు ఉన్నాయి. ఈ సరస్సుల కింద పంట సాగుకు ఇబ్బంది లేకున్నా.. రాబోయే రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు ఎదురుకానుందనే ఆందోళన వ్యక్తం అవుతుంది.

• మహబూబా బాద్ జిల్లా కేసము ద్రంలో వట్టివాగు ఎండిపోవటంతో సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీళ్లు కరువయ్యాయి. ఇలా చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల్లో నీళ్ల లేకపోవటంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

• జనగామ జిల్లా కొడకండ్ల మండలం రామవరంలో గరిడె శ్రీనివాస్, యాకయ్య కొత్తగా రెండు బోర్లు వేసినా చుక్కనీరు పడకపోవటంతో వరి పంటపై ఆశలు వదులుకొని, పశువులకు మేతగా చేశారు.

• భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన కనిరెడ్డి అనే రైతు రెండు ఎకరాల్లో వరి సాగు చేసి, రూ.70వేల వరకు పెట్టుబడి పెట్టారు. అయితే డీబీఎం-38 కాలవ నుంచి చుక్క నీరు రాకపోవటంతో పంట ఎండిపోతుంది. దీంతో శనివారం తన పంటలను పశువులకు మేతగా మార్చి నిరసన వ్యక్తం చేశారు.

• జనగామ మండలం సిద్దెంకి, గానుగుపహడ్ గ్రామాల్లో సాగునీరు లేక పంటలు ఎండిపోవడంతో రైతులు రాములు, శ్రీనివాస్‌లు గొర్రెలు, మేకలు, పశువులకు మేతగా వదిలేశారు.



ఎండిపోతున్న పంటలకు నీరందించాలని జనగామలో ధర్నా చేస్తున్న రైతులు (ఫైల్)



లింగాలఘనపూర్ మండలంలో ఎండుతున్న పంట

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో వివిధ ప్రాజెక్టులు, చెరువుల కింద యాసంగి పంటలకు సాగు ప్రణాళిక ఇలా..

ప్రాజెక్టు	ఎకరాలు
దేవాదుల	1,73,153
కాళేశ్వరం	73,0370
బొగ్గులవాగు ప్రాజెక్టు	2,500
పాఖాల సరస్సు	10,500
రామప్ప సరస్సు	6,780
లక్నవరం	4,150
మల్లూరు వాగు ప్రాజెక్టు	1,500
పాలెం వాగు ప్రాజెక్టు	6,000
ఎస్సారెస్పీ ఫేజ్-1	3,61,078
ఎస్సారెస్పీ ఫేజ్-2	1,36,030

ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో పంటల సాగు వివరాలు

జిల్లా	వరి (ఎకరాల్లో)	మొక్కజొన్న (ఎకరాల్లో)	ఇతర పంటలు (ఎకరాల్లో)	మొత్తం (ఎకరాల్లో)
వరంగల్	1,05,500	1,03,530	3,100	2,12,130
హనుమకొండ	1,23,500	62,120	4,150	1,89,770
జనగామ	1,80,400	12,530	4,511	1,97,441
మహబూబాబాద్	1,36,112	45,714	4,814	1,86,640
భూపాలపల్లి	83,859	18,582	633	1,03,074
ములుగు	31,328	4,326	1,750	37,404
మొత్తం	6,60,699	2,46,802	18,958	9,26,459

శ్మశానవాటిక స్థలం కబ్జా: పోలీసులకు ఫిర్యాదు

కరీమాబాద్, మార్చి1, (ఆంధ్రజ్యోతి): శ్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసి చర్చి నిర్మించేందుకు కొందరు పాస్టర్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఉర్సు దళితకాలనీ అభివృద్ధి కమిటీ, కాలనీ వాసులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే.. 41వ డివిజన్ ఉర్సు హరిజన కాలనీలో దళిత శ్మశాన వాటిక ఉంది. దీనికి 2005లో అప్పటి కార్పొరేటర్ మునిసిపల్ కార్పొరేషన్ నిధులతో ప్రహరీ నిర్మించారు. అయితే ఇటీవల కొందరు పాస్టర్లు దాన్ని కూల్చివేసి అక్కడ ప్రార్థనమందిరం పేరుతో ఓ బ్యానర్ కట్టారు. అంతేగాకుండా శనివారం డోజర్‌తో శ్మశానవాటిక స్థలాన్ని చదును చేస్తుండగా కాలనీవాసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం శ్మశానవాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ కాలనీవాసులు మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీకాంత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రహరీని కూల్చివేసి బ్యానర్ ఏర్పాటు చేసిన దృశ్యం

విద్యార్థుల మేధా శక్తిని పెంపొందిస్తున్నాం

షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్‌యాదవ్



అవార్డులు పొందిన విద్యార్థులతో షైన్ హైస్కూల్ మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు

ఖిలావరంగల్, మార్చి 1(ఆంధ్రజ్యోతి): నేటి పోటీ ప్రపంచానికి దీటుగా విద్యార్థుల మేధాశక్తిని పెంపొం దిస్తున్నామని షైన్ హైస్కూల్ చైర్మన్ మూగల కుమార్‌యాదవ్ అన్నారు. శనివారం శివనగరలోని షైన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉత్తమమైన, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. కెఎస్‌వో, కెఎంవో, కుర్సీ సీఆర్‌ఎంవో తదితర పోటీ పరీక్షలలో తమ విద్యార్థులు వరుసగా జిల్లా, రాష్ట్రస్థాయి అవార్డులను అందుకున్నారని అన్నారు. ఇందుకు కృషి చేసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఆయన అభినందించారు. రానున్న రోజులలో సైతం షైన్ విద్యాసంస్థల సత్తాను చాటుదామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రమ, ప్రిన్సిపాల్ మానస, వివిధ శాఖల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సినీ గేయ రచయిత 'కాసర్ల'కు సన్మానం



కాసర్ల శ్యాంను సన్మానిస్తున్న గండె నవీన్, అడెపు రవీందర్ తదితరులు

మట్టెవాడ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ గేయ రచయిత కాసర్ల శ్యాంను వరంగల్ లయన్స్ క్లబ్ ఆఫ్ పోతన ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈనెల 6న న్యూయార్క్‌లో నిర్వహించే తెలుగు అసోషియేషన్ (ఎన్‌వైటీటీ)కి ఆయన వెళ్తున్న సందర్భంగా వరంగల్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ గండె నవీన్, వి. గిరిధర్, అడెపు రవీందర్, రత్నాకర్, జనగాం రాము, వేణుగోపాల్, గోపి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన 'స్ఫూర్తి'

- విద్యార్థుల్లో మానసిక స్థైర్యం నింపిన కార్యక్రమం
- జిల్లావ్యాప్తంగా 180 పాఠశాలల్లో అవగాహన కల్పించిన అధికారులు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాలుగు వారాలు (ప్రతీ శనివారం) కొనసాగిన 'స్ఫూర్తి' కార్యక్రమం విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపింది. విద్యార్థులు అనేక సామాజిక, మానసిక అంశాల గురించి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 8వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెల 1వ తేదీన ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆలోచన, ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో వినూత్న రీతిలో 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా ఫిబ్రవరి 8న ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో నిర్వహించారు. విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు, ఒత్తిడిలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై బోధించారు. 15వ తేదీన రాయపర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో, 22న ఖిలా వరంగల్, వరంగల్ మండలాల్లోని సుమారు 45 పాఠశాలల్లో సంక్షేమ హాస్టళ్లలో అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో 6వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు వివిధ నైపుణ్యాల గురించి వివరించారు.

● నరేంద్రనగర్ పాఠశాలలో పాల్గొన్న కలెక్టర్..

వరంగల్ నరేంద్ర నగర్ పాఠశాలలో గత నెల 21వ తేదీన నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి షార్ట్ ఫిలిం వీక్షించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్‌లో వారు ఏం కావాలను కుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాన్ని ఎంచుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలని సూచించారు. పదో తరగతిలో 9.7 జీపీఏ సాధించే విద్యార్థులకు దావత్ ఇస్తానని చెప్పి వారిని ఉత్సాహపరిచారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులు, రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు.



గీసుగొండ మండలం వంచనగిరి పాఠశాలలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో కౌసల్యాదేవి

● 9 మండలాల్లో ఒకే రోజు

ఈ నెల 1వ తేదీన జిల్లాలోని తొమ్మిది మండలాలు అయిన చెన్నారావుపేట, దుగ్గొండి, గీసుగొండ, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగెం, వర్ధన్నపేట మండలంలోని 106 పాఠశాలలు, వసతి గృహాలు, కేజీబీవీలు, గురుకులాల్లో ఒకే రోజు స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలబాలికల జీవన నైపుణ్యాలను పెంచుకోవడంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు సమన్వయంతో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొబైల్ ఫోన్లు అవసరం ఉన్నంత వరకే వినియోగించుకోవాలని, అధికంగా వినియోగిస్తే బానిసగా మారే ప్రమాదం ఉందని విద్యార్థులకు వివరించారు. నాలుగు విడతల్లో జిల్లాలోని మొత్తం 180 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.

● బోధించిన అంశాలు..

ఒక వ్యక్తి లేదా విద్యార్థికి జీవితంలో ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, కష్టమైన పరిస్థితులు, ఒత్తిడిని ఎదుర్కోవడం, సమయస్ఫూర్తి కలిగి ఉండడాన్ని జీవన నైపుణ్యం లేదా మానసిక సామర్థం అంటారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ బాలబాలికలకు 10 జీవన నైపుణ్యాలను జారీ చేసింది. స్వీయ అవగాహన, సమానుభూతి, సమస్య పరిష్కార నైపుణ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం, ప్రతిభాపూర్వక భావ వ్యక్తీకరణ, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక ఆలోచన, పరస్పర వ్యక్తిగత సంబంధాలు, భావోద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యం, ఒత్తిడి నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మట్టి కొనుగోలు గడువు పెంపు

మిల్స్‌కాలనీ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): భద్రకాళి చెరువులో ఉన్న పూడిక మట్టిని కొనుగోలుకు చేసేందుకు గడువును మార్చి 15వరకు పొడిగించినట్లు ఇరిగేషన్ ఈఈ ఎం.శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఇచ్చిన గడువులో వరుసగా సెలవులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నల్లమట్టి కావాల్సిన వారు హనుమకొండ నక్కలగుట్టలోని ఇరిగేషన్ శాఖ డివిజన్ నెంబర్-2 కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు 9515483828, 9440638401 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు వసతులు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ళ శరత్



సమావేశంలో మాట్లాడుతున్న శరత్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదళ్ళ శరత్ డిమాండ్ చేశారు. శనివారం శివనగర్‌లోని తమ్మెరభవన్‌లో అయన మాట్లాడారు.

ఈ నెల 5 నుంచి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిం చాలని, మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సీహెచ్ హరీష్, శివ కుమార్, శరత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీమాపై అవగాహన

కరీమాబాద్, మార్చి1,(ఆంధ్రజ్యోతి): కార్మిక బీమా సంస్థ 74వ వార్షికోత్సవం సందర్భంగా కరీమాబాద్ ఈఎస్ఐ డిస్పెన్సరీలో కార్మిక కుటుంబాలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ బి.జగదీశ్‌బాబు మాట్లాడుతూ.. బీమా వల్ల కలిగే ప్రయోజనాలు, వైద్యశిబిరాల వినియోగం, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ వైద్య సిబ్బంది నరేందర్, సుజాత, శ్రీధర్, రవీందర్, హైమావతి, భాగ్య, ఉమ, రవి, ప్రజ్ఞ, కమల్, సారంగపాణి, కుమారస్వామి, భవానీ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

బయో మిథనైజేషన్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- కార్యాలయంలో బయోప్లాంట్ పరిశీలన

వరంగల్ కార్పొరేషన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): బయో మిథనైజేషన్ ప్లాంట్ సామర్థ్యాన్ని మరింత పెంచాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో కొనసాగుతున్న బయో మిథనైజేషన్ ప్లాంట్‌ను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి పరికరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్లాంట్ సామర్థ్యం ఎంత, ప్రతీ రోజు ఎంత గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నారు ?ఎంత తడి చెత్తను ఉపయోగిస్తున్నారు ? ఎంత కరెంటు ఉత్పత్తి చేస్తున్నారు ? అని అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజు రెండు టన్నుల కూరగాయల వ్యర్థాలు ఉపయోగించి బయో మిథనైజేషన్ ప్రక్రియ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేశ్ కమిషనర్‌కు వివరించారు. ఇక్కడ తయారు చేసిన విద్యుత్‌ను బల్దియా ప్రధాన కార్యాలయంలోని మొదటి అంతస్తుకు ఉపయోగిస్తున్నామని రాజేష్ చెప్పారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్లాంట్ నిర్వహణను ఇదే విధంగా కొనసాగిస్తూ మరమ్మతులు వస్తే వెంటనే రిపేరు చేయాలని అక్కడి అధికారులకు ఆదేశించారు. శానిటేషన్, ఎలక్ట్రికల్ అధికారులు సమన్వయంలో పని చేస్తూ బయో ప్లాంట్‌ను నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్ నరేందర్, ఏఈ సంతోష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నూరి శ్యాంరాజ్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



బయో ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్



మోదీ చిత్ర పటానికి పుష్పాభిషేకం చేస్తున్న గంటా రవికుమార్, బీజేపీ శ్రేణులు



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

ఎయిర్‌పోర్ట్ మంజూరుపై బీజేపీ హర్షం

ఓరుగల్లుకు మోదీ బహుమతి అంటూ సంబరాలు

మామునూరులో ప్రధాని చిత్ర పటానికి పుష్పాభిషేకం

మామునూరు, మార్చి 1(ఆంధ్రజ్యోతి): ఓరుగల్లు ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు ప్రధాన మంత్రి మోదీ గిఫ్ట్‌గా ఎయిర్‌పోర్ట్‌ను ఇచ్చారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రూ.450 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా శనివారం మామునూరు ఎయిర్‌పోర్టు వద్ద మోదీ చిత్ర పటానికి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడికి రైల్వే పరిశ్రమలతో పాటు ఎయిర్‌పోర్ట్ వస్తున్నందున ఉన్నతశ్రేణి నగరంగా వరంగల్ మారనుందని అన్నారు. ఇప్పటికే స్మార్ట్ సిటీ, హృదయ్ పథకం, అమృత్‌స్కీంతో నగరాన్ని సర్వాంగా సుందరంగా తీర్చి దిద్దిన ఘనత నరేంద్ర మోదీదేనని అన్నారు. ఎయిర్ పోర్టు రాకతో జిల్లా ప్రజలకు ఉపాధి లభించనుందని తెలిపారు. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవని, భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయని, దాదాపు 32 ఏళ్ల క్రితం మూతపడిన మామునూరు విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుందని అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామ్మోహన్‌నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఓరుగల్లు అభివృద్ధికి పెద్దపీట: ప్రదీప్‌రావు

శంభునిపేట, మార్చి1 (ఆంధ్రజ్యోతి): చారిత్రక వరంగల్ నగరాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రాధాన్యం ఇస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. వరంగల్ మామునూరు ఏయిర్‌పోర్ట్ పనులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన సందర్భంగా నగరంలో బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. 39,40,41,42 డివిజన్‌లలో బీజేపీ మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు, తాళ్లపల్లి అర్జున్, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమృత్, హృదయ్, స్మార్ట్ సిటీ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే వరంగల్ నగరం అభివృద్ధి చెందిందన్నారు. ఎయిర్‌పోర్టు వల్ల అనేక కంపెనీలు నగరానికి వస్తాయని, స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. శంభునిపేట, ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా నాయకులు కర్నె రవీందర్, బక్కి రంజిత్, బైరి నాగరాజు, ఆకుతోట రాజు, మాచర్ల దీన్‌దయాల్, గోగికార్ అనిల్, పేర్ల అనిల్ కుమార్, బక్కి రంజిత్, రామోజు మోహనాచారి, అంకాల జనార్ధన్, మిట్టపల్లి కపిల్, ఆరె కార్తిక్ చాపల నాగరాజు, దూడ పరమేష్, దుబ్యాల అశోక్, దారబోయిన అనిల్, క్యాతం రంజిత్, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, బోయిని రాజు, బౌరిశెటట్టి రాజేష్, ఆవునూరి రంజిత్, తోట కృష్ణ, గూడూరు తిరుపతిరెడ్డి, ఆకుతోట అజయ్ రాదారపు మహేష్, ఐలన్న, వంచనగిరి రాజు, కర్నె వాసుదేవ్, కంజర్ల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి 13 వరకు కిసాన్ మోర్చా నిరసనలు

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

గిర్మాజీపేట,మార్చి1(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా ఈనెల 5 నుంచి 13 వరకు సంయుక్త కిసాన్ మోర్చా చేపట్టిన రాష్ట్ర వ్యాప్త నిరసనల్లో రైతులు, రైతు సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్‌లోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని సంక్షోభంలో పడేసిందని ఆరోపించారు. పెట్టుబడులు పెరిగి, దిగుబడులు రాక, గిట్టుబాటు ధరల లేక రైతులు అప్పులపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చికి రూ.25 వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని, ఏ ఒక్కటీ అమలు చేయలేదని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఉరటి ఆంశాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పి.బుచ్చిరెడ్డి, ఎం.పేరయ్య, జె.అంబయ్య, విజేందర్, జనార్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి,రవీందర్, రాజు, సోమిడీ సాంబయ్య, బి.ఎల్లయ్య, లచ్చులు, ఎస్.రాజమౌళి, బి.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

భద్రకాళి అమ్మవారి ఆదాయం రూ.66 లక్షలు



కానుకలు లెక్కిస్తున్న సేవా సమితి సభ్యులు

వరంగల్ కల్చరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): భద్రకాళి అమ్మవారికి హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని శనివారం లెక్కించారు. మొత్తం రూ.66,00,196లు సమకూరిందని, నగదును కేఎంసీలోని యూనియన్ బ్యాంకులో జమ చేశామని ఈవో శేషు భారతి తెలిపారు. దాంతో పాటు విదేశీ కరెన్సీ 186, యూఎస్ఏ డాలర్లు 200, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్‌బైసా 10, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ పౌండ్లు 10, యూరోలు 15, మలేషియా రంగెట్స్ 11, సింగపూర్ డాలర్లు 2, టాంజానియా కరెన్సీ 2 వేలు లభించాయన్నారు. అంతేగాకుండా మిశ్రమ బంగారం, వెండిని తిరిగి హుండీలోనే వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు, లక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● అమ్మవారిని దర్శించుకున్న విజిలెన్స్ అధికారి

భద్రకాళి అమ్మవారిని రాష్ట్ర విజిలెన్స్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖరగౌడ్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. ముందుగా వల్లభ గణపతిని దర్శించుకొని అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించారు.



మొక్కులు చెల్లిస్తున్న విజిలెన్స్ జేసీ చంద్రశేఖర్‌గౌడ్

దివ్యాంగులకు ఐడీ నంబర్ ఇవ్వాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఇతర అధికారులు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు యూడీఐడీ నంబర్ జనరేట్ చేయాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అన్నారు. సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడీ (యూడీఐడీ) జారీ, సోలార్ పవర్ ప్లాంట్లు, మహిళా సంఘాలు తదితర అంశాలపై శనివారం జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో దివ్య మాట్లాడుతూ.. దివ్యాంగులకు యూడీఐడీ కార్డు కోసం యూడీఐడీ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో లేదా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూడీఐడీ కార్డులు ఇచ్చామని, 2025 మార్చి నుంచి సదరం సర్టిఫికెట్ల కోసం యూడీఐడీ పోర్టల్‌లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.

ఇందుకోసం మీసేవ కేంద్రాల ఆపరేటర్లకు, అధికారులకు శిక్షణ ఇవ్వాలన్నారు. కచ్చితమైన చిరునామాతో సదరం సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్‌లోకి వెళుతుందని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్దిదారులు ఇచ్చిన సెల్‌ఫోన్‌కు సమాచారం వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్‌లకు హాజరైతే వైద్యులు పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ణయిస్తారని, తదుపరి సర్టిఫికెట్ మంజూరు చేస్తారని అన్నారు. సర్టిఫికెట్లు ట్యాంపరింగ్ జరగకుండా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసి సంతకం చేసిన ధ్రువీకరణ పత్రాలను హాస్పిటల్, డీఆర్‌డీవో కార్యాలయాల్లో భద్రపర్చాలని సూచించారు.

దరఖాస్తులో నింపిన చిరునామాకు యూడీఐడీ కార్డు స్పీడ్ పోస్టు ద్వారా అందుతుందని, సర్టిఫికెట్‌ను యూడీఐడీ పోర్టల్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆమె వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, ప్రధాన ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

గిర్మాజిపేట, మార్చి1(ఆంధ్రజ్యోతి): రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం వరంగల్ శాఖను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పల్లంకొండ చంద్రమోహన్, కార్యదర్శిగా ఎం.వెంకన్న, కోశాధికారి కె.సంపత్ కుమార్‌లతో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రైల్వే ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం వరంగల్ శాఖ కార్యాలయంలో డివిజనల్ అధ్యక్షుడు వీరన్న, కార్యదర్శి రాజశేఖర్, వర్కింగ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌ల సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి. అదేవిధంగా సీనియర్ వర్కింగ్ అధ్యక్షుడిగా రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శివకుమార్, ప్రవీణ్, రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు చంద్రమోహన్ మాట్లాడుతూ.. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

పద్మశాలి మహాసభకు తరలండి

- సంఘం జాతీయ అధ్యక్షుడు కందకట్ల స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కందకట్ల స్వామి

గిర్మాజీపేట,మార్చి1 (ఆంధ్రజ్యోతి): రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో పద్మశాలీలు అభ్యున్నతి సాధించే ప్రణాళికతో ఈనెల 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 8వ రాష్ట్ర మహాసభకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున పద్మశాలీలు తరలిరావాలని సంఘం జాతీయ అధ్యక్షుడు కందకట్ల స్వామి పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ చార్‌బౌళి పద్మశాలి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభను విజయవంతం చేసేందుకు జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. పద్మశాలి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కె.మురళి మాట్లాడుతూ.. అత్యంత కీలకమైన రాజకీయరంగంలో పద్మశాలీలు వెనుకబడి ఉన్నారని, రాజకీయంగా తమ సత్తా చాటేలా ఈ మహాసభను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కులగణనతో వెనుకబడిన వర్గాలకు సముచిత ప్రాధాన్యం దక్కుతుందని అన్నారు. పద్మశాలీలు సంఘటితంగా ఉంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు అడేపు రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మహాసభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పద్మశాలీలను తరలిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బి.ఆనంద్, జాతీయ ప్రధాన కార్యదర్శి జి.జగన్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంచదర్ రావు, సంఘం జాతీయ, రాష్ట్ర నాయకులు గండు ప్రభాకర్, వడ్నాల నరేందర్, ఈగ వెంకటేశ్వర్లు, వి.రాజ్‌గోపాల్, టి.రవిందర్, పి.కృష్ణప్రసాద్ , గడ్డం కేశవమూర్తి, గడ్డం భాస్కర్, కె.ప్రశాంత్, కె.వెంకటేశ్వర్లు, పి.రాజేందర్, సత్యనారాయణ, కుసుమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరం

వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబ

వరంగల్ లీగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌పై ముందు జాగ్రత్త అవసరమని వరంగల్ జిల్లా ప్రధాన జడ్జి నిర్మల గీతాంబ అన్నారు. శనివారం జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో క్యాన్సర్‌పై అవగాహన, స్క్రీనింగ్ పరీక్షల ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ మహమ్మారిని ముందే గ్రహించగలిగితే దాని నివారణ సులభ తరమవుతుందని తద్వారా ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడొచ్చని తెలిపారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని ఈ సందర్భంగా న్యాయ శాఖ ఉద్యోగులకు, న్యాయవాదులకు సూచించారు. ప్రతిమ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ అవినాష్ తిప్పని మాట్లాడుతూ వివిధ క్యాన్సర్ల లక్షణాలు క్యాన్సర్ రాకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో అదనపు జడ్జిలు, సీనియర్, జూనియర్ జడ్జిలు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమా దేశ్‌పాండే, తీగల జీవన్‌గౌడ్, రమేష్‌బాబు, ప్రతిమ ఆస్పత్రి డాక్టర్లు, న్యాయ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ★★
ANDHRAJYOTHY
గ్రేటర్ వరంగల్ 5
ఆదివారం 2 మార్చి 2025

నెలవంక కనిపించె..

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు షురూ

7

కన్నీటి కష్టం..

ఎండిన వరి.. ఎడ్లకు మేతగా..

భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకన్న అనే రైతు అదేగ్రామంలో చెరువు కింద ఉన్న రెండెకరాల్లో మిర్చి.. అర ఎకరంలో వరి పంట వేశాడు. కానీ కొద్దిరోజులుగా చెరువులో నీరు తగ్గడంతో సాగునీరు సక్రమంగా అందకపోవడంతో వరి పూర్తిగా ఎండిపోయింది. దీంతో ఆవేదన చెందిన ఆ రైతు శనివారం ఇదిగో ఇలా తన ఎడ్లకు మేతగా వదిలేశాడు. ఇక రెండెకరాల్లో వేసిన మిర్చి పంట కూడా చివర దశలో ఉందని, దానికి కూడా సక్రమంగా తడులు అందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందని వెంకన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.




స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎండిన మొక్కజొన్నను చూపుతున్న రైతు వెంకటయ్య

ఆశల తడి ఆవిరి!

- ఎండుతున్న యాసంగి పంటలు
- ప్రభుత్వం కేటాయించిన పద్ధతిలో ప్రాజెక్టుల నుంచి అందని నీరు
- దేవాదుల, ఎస్సారెస్పీ ఫేజ్-2 ఆయకట్టు రైతులకు నీటి కష్టాలు
- చెరువులు, కుంటలు, వాగుల పరిధిలోనూ అదే పరిస్థితి
- పశువులకు మేతగా మారుతున్న వరి, మొక్కజొన్న
- సాగునీటి కోసం రోడ్డెక్కుతున్న అన్నదాతలు
- ఉమ్మడి జిల్లాలో 9,26,459 ఎకరాల్లో పంటల సాగు
- అత్యధికంగా 6.61 లక్షల ఎకరాలకు పైగా సాగయిన వరి

7


వరి పొలంలో మేస్తున్న ఎడ్లు

ఉమ్మడి జిల్లాలో తీవ్రమవుతున్న సాగునీటి కొరత

అన్నదాతల ఆశలు ఆవిరవుతున్నాయి. ఎన్నో ఆశలతో సాగుచేసిన యాసంగి పంటలు చివరి తడి అందక ఎండుతున్నాయి. కళ్లెదుటే తమ ఆశల సాగు ధ్వంసమవుతుండటాన్ని చూస్తున్న రైతుల కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. సాగునీరిచ్చి పంటలను కాపాడాలని ఆ కర్షకుల కాళ్లు ఆందోళనల బాట పడుతున్నాయి. తమను ఆదుకునే వారే లేరా అటూ ఆ గొంతులు నినదిస్తున్నాయి. చెరువులు, కుంటలు, వాగులు, బోర్లలో నీళ్లు అడగంటుతుండగా.. ఉమ్మడి జిల్లా రైతులకు వరప్రదాయినిగా భావించే దేవాదుల, ఎస్సారెస్పీ కాల్వల నుంచి ఆశించిన స్థాయిలో నీరందక పచ్చని భూములు బీటలు వారుతున్నాయి.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్


సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు

సీఎం సార్.. థాంక్యూ

- రేవంత్‌ను కలిసిన ఓరుగల్లు ఎమ్మెల్యేలు, ఎంపీలు
- ఎయిర్‌పోర్టుకు గ్రీన్‌సిగ్నల్ పట్ల కృతజ్ఞతలు తెలిపిన నేతలు
- బడ్జెట్‌లో నగరాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

వరంగల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వరంగల్ ఎయిర్‌పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో రేవంత్‌ను వరంగల్ పశ్చిమ, స్టేషన్‌ఘనపూర్, వర్ధన్నపేట, పరకాల ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, మురళీనాయక్ వరంగల్, మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, బలరాంనాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్‌కు ఎయిర్‌పోర్టు మంజూరు చేయించేందుకు కృషి చేసిన రేవంత్‌రెడ్డికి ధన్యావాదాలు తెలిపారు. వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చారని, వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు చూపిస్తున్న చొరవ చూపుతున్నారని వారు సీఎం వద్ద ప్రస్తావించారు. అలాగే ఈ నెలలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీకి మొదటి విడతలో రూ.2వేల కోట్ల నిధులు కేటాయించాలని, అలా ఇతర అభివృద్ధి పనులకు కూడా మరిన్ని నిధులు ఇవ్వాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


మ్యూజికల్ నైట్‌లో కేరింతలు కొడుతున్న విద్యార్థులు, పాటలతో అలరించిన సినీ నేపథ్యగాయని గీతామాధురి

హుషారెత్తించేలా..

- రెండో రోజు సందడిగా వసంతోత్సవం
- లలిత కళల సమాహారంగా సాగిన ఈవెంట్లు
- పలు విభాగాల్లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థులు
- మినీ భారతాన్ని తలపించిన నిట్ క్యాంపస్
- విద్యార్థులను ఉర్రూతలూగించిన కార్యక్రమాలు

వివరాలు 7వ పేజీలో

భార్య పన్నాగానికి బలైన సుమంత్ రెడ్డి

- హత్యాయత్నానికి గురైన వైద్యుడు.. చికిత్స పొందుతూ మృతి
- వారం రోజులుగా మృత్యువుతో పోరాడి తుదిశ్వాస
- పరాయి వ్యక్తి మోజులో భర్తనే కడతేర్చిన భార్య
- ప్రియుడు, అతడి స్నేహితుడితో కలిసి ఘాతుకం
- ఇప్పటికే కటకటాల పాలైన నిందితులు

6


డాక్టర్ గాదె సుమంత్ రెడ్డి (ఫైల్)

ఆ ఘనత మాదే.. కాదు మాదే..


మామునూరు వద్ద కాంగ్రెస్, బీజేపీ నాయకుల నినాదాలు

- మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో గలాటా
- ప్రతిపాదిత స్థలం వద్ద కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీ సంబురాలు
- కార్యకర్తల మధ్య తోపులాట.. స్వల్ప ఉద్రిక్తత

6


దూపకుంటలో పర్యటిస్తున్న బల్దియా కమిషనర్

త్వరితగతిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలించాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పొరేషన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నగరంతో పాటు విలీన గ్రామాలలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా జరగాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి 40వ డివిజన్ ఉర్సు ప్రగతినగర్ కాలనీ, 43వ డివిజన్ దూపకుంట ప్రాంతాల్లో శనివారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. 150 ఎల్ఆర్ఎస్‌కు అర్హత పొందిన వారిని గుర్తించి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. జూనియర్ అసిస్టెంట్లు రోజు 30 మందిని దరఖాస్తులు చేసుకున్న భూ యజమానులకు కలిసి ఎల్ఆర్ఎస్ గుర్తించి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఏసీపీ ఇర్షాద్, టీపీ ఎస్‌లు అనిల్, నవీన్‌లు పాల్గొన్నారు.



చదువుతోనే ఉన్నతమైన భవిష్యత్



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : చదువుతోనే విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మారాయిన్‌పహాడ్ గ్రామంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో 17వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లోని విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం డివిజన్‌లో విద్య కోసం నూతనంగా విద్యాలయాలను నిర్మాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఎంఈవో బైరీ సరళ, చర్చి ఫాదర్ యాగా రెడ్డి, ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, నెక్కొండ బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, గజ్జి రాజు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి


నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో మాదిగ అమరవీరుల ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు

నర్సంపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మాదిగ అమర వీరుల త్యాగాలు మరువలేనివని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపెల్లి ప్రణయదీప్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు తడుగుల విజయ్‌కుమార్, డీపీడీపీఎస్ జాతీయ అధ్యక్షుడు అందె రవి అన్నారు. ఎస్సీ వర్గీకరణకోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో 30 ఏళ్ళుగా జరిగిన పోరాటంలో చురుకుగా పాల్గొని ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరులు తెల్లబండ్ల రవి, సిరా నాగేశ్వర్‌రావు, గిరిజాపురం ప్రభాకర్, పొన్నాల సురేందర్, నమ్మిన దామోదర్, ములుగురి మహేశ్, పెద్ద ప్రకాశం రావు, దర్శనాల భారతిల సంస్మరణ సభను శ నివారం ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించి అది సంపూర్ణంగా జరిగేలా దండోరా దళపతి మందకృష్ణ కృషి చేసి అమరుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలిసేలా చేస్తారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కొడారి రవి, చింతం సిద్ధూ, కొలకలూరి నిరంజన్, మునిగె యాకూబ్, వేల్పుగొండ రాజు, మాదాసి బాబు, గుండేటి వీరేశం, ఉప్పలయ్య, సదానందం, దామెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

• దుగ్గొండి (ఆంధ్రజ్యోతి): మాదిగ హక్కుల కోసం ఉద్యమించి ప్రాణాలుకో ల్పోయిన అమరవీరుల త్యాగాలు వృథాకా వని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి, ఎం ఎస్పీ జిల్లా అధ్యక్షుడు కల్లెపెల్లి ప్రణయ్ దీప్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలో శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించగా ఆయన ముఖ్య అతిథి గా మాట్లాడారు. కార్యక్రమంలో కొలగాని రవి, మామునూరి శ్రీధర్, గోర్కటి రాజ్‌కు మార్, ప్రవీణ్, జన్ను రవి, దామెర సుధా కర్, కోటి, మధు తదితరులు పాల్గొన్నారు.

• పర్వతగిరి (ఆంధ్రజ్యోతి) : ఏబీసీడీ వర్గీకరణకోసం ప్రాణత్యాగాలు చేసిన మాదిగ అమరవీ రుల సంస్మరణ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొ త్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం అమర వీరులకు జోహార్లు అంటూ నినాదాలుచేశారు. కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాక య్యమాదిగ, ఎంఎస్పీ జిల్లాఉపాధ్యక్షుడు జిల్లా ధర్మయ్య మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షు డు జిల్లా శ్రీనివాస్‌మాదిగ, నాయకులు దేవేందర్ మాదిగ, కనకరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

• నెక్కొండ (ఆంధ్రజ్యోతి) : ఎమ్మార్పీఎస్ ఉద్యమ కాలంలో మరణించిన మృతవీరులకు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెక్కొండ అంబేద్కర్ సెంటర్‌లో శనివారం నివాళులర్పించారు. మాదిగల భవిష్యత్తు తరాల కోసం వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో జరిగిన 30ఏళ్ల ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను మరవద్దన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదునూరి వెంకన్న, నాయకులు మారంపల్లి కొమ్మాలు, కొమ్ము కార్తిక్, స్వామి, యాకూబ్, భాస్కర్, రాజు, యాకయ్య, మహేందర్, బాలరాజు, కవిరాజ్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

• రాయపర్తి (ఆంధ్రజ్యోతి) : మాదిగ అమరవీరుల త్యాగఫలమే ఎస్సీ వర్గీకరణకు అడుగు పడిందని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు కందికట్ల విజయ్‌మాదిగ, ఐత రాజుమాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వశపాక కుమార్, కందికట్ల శ్రీనివాస్, ఐత రాంచందర్, కంజర్ల ఎల్లయ్య, రమేష్, నరేష్, రాజు, రవీందర్, మహేష్, కొమురయ్య పాల్గొన్నారు.

• వర్ధన్నపేట (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు వర్ధన్నపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నేతలు మంద కుమార్, వేల్పుల సూరన్న, బి.దయాకర్, బి.మహేందర్, జె.రాములు, కె.విజయ్, కొమురయ్య పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలి


లక్నేపల్లి ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న డీఈవో జ్ఞానేశ్వర్

నర్సంపేట టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో జ్ఞానేశ్వర్ అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్నేపల్లి ప్రభుత్వ హైస్కూల్‌ను డీఈవో సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఎలాంటి ఒత్తిడి, ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే భాంజిపేట ప్రభుత్వ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమ అమలు తీరును శనివారం ఎంపీడీవో శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ చిన్ననాటి నుండే మానవీయ విలువలను అలవర్చుకోవాలన్నారు. అలాగే మండలంలోని గురిజాల గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నర్సంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సదానందం, ఉపాధ్యాయులు రాయబోను, నాగరాణి, రవికుమార్, రవీందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

• ఖానాపురం (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు మానసిక ధృడత్వాన్ని పెంపొందించుకోవాలిన జిల్లా వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. శనివారం బుధరావుపేట శివారు ఐనపల్లి గ్రామంలోని జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సువర్ణభాస్కర్, ఏఈవో అంకుషావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• సంగెం (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలని సంగెం తహసీల్దార్ రాజ్‌కుమార్ చెప్పారు. మండలంలోని పలు గ్రామాల్లో స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పరీక్షల్లో ఎలాంటి భయం లేకుండా రాయాలని చెప్పారు. ఈ సందర్భంగా సంగెంలో ఎంఈవో రాము, కాపుల కనపర్తి పాఠశాలలో వ్యవసాయ శాఖాధికారి యాకయ్య, గవిచర్లలో ఎంపీడీవో రవీందర్, కాట్రపల్లిలో ఎంపివో కొమురయ్యలతో పాటు పలువురు అధికారులు పలు పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్‌లు సాంబయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

• గీసుగొండ (ఆంధ్రజ్యోతి) : రాబోయే టెన్త్ పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికయుతంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తహసీల్దార్ రియాజుద్దిన్ అన్నారు. పదో తరగతి పరీక్షల దృష్ట్యా శాయంపేట, గీసుగొండ, కొమ్మాల, ఎలుకుర్తి, ధర్మారం, గొర్రెకుంట, మొగిలిచర్ల, గంగదేవిపల్లి హైస్కూల్స్‌లో విద్యార్థులకు స్ఫూర్తి డిజిటల్ క్లాస్‌ల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు అందచేశారు.

• చెన్నారావుపేట(ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్ ములుక సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి మానసిక ఒత్తిడి జయంచి కేరీర్ గైడెన్స్‌పై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయ, ఏఈవో శశికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• నెక్కొండ (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రాజమణి అన్నారు.నెక్కొండ హైస్కూల్‌లో శనివారం జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతపై ఏర్పాటు చేసిన స్ఫూర్తి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ రంగరావు, స్ఫూర్తి కో-ఆర్డినేటర్ హరీష్, ఉపాధ్యాయులు ఇక్బాల్‌ఖాన్, శ్రీదేవి, లక్ష్మణ్, వినయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, పూర్ణిమ, ఐలయ్య పాల్గొన్నారు.

• దుగ్గొండి (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల జీవితంలో ఎదురయ్యే సమస్యలు సమయ స్ఫూర్తితో ఎదుర్కోవాలని ఎంపీడీవో లెక్కల అరుంధతి విద్యార్థులకు సూచించారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో రత్నం, ప్రిన్సిపాల్ మంజుల, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

• వర్ధన్నపేట (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారిణి కటకం కల్పన అన్నారు. వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు మనుజేందర్ రెడ్డి, వాణి, కుమారస్వామి, అశోక్, మదన్‌మోహన్, బరిగెల దేవయ్య, రోహిణి దేవి, కల్యాణి, సునీత, పీఈటీ కుమారస్వామి, సుధ, జయాంజలి తదితరులు పాల్గొన్నారు.


మల్లంపల్లి కేజీబీవీలో మాట్లాడుతున్న ఎంపీడీవో అరుంధతి

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

వర్ధన్నపేట రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో చదువుల్లో రాణిస్తూ, అవకాశాలను అందిపుచ్చుకోవాలని పాఠశాల హెచ్‌ఎం మహేష్ నాయక్ తెలిపారు. శనివారం మండలంలోని దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన స్వర్ణలతకు రూ.10 వేలు, రెండో ర్యాంక్ సాధించిన విద్యార్థి శ్రావణికి రూ.5 వేల నగదు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న బడిని మరిచిపోకుండా చారిటబుల్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. ఈసారి రెండో ర్యాంక్ సాధించిన విద్యార్థినికి కూడా ప్రత్యేకంగా లిఖిత తనవంతుగా నగదు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు జయశ్రీ, మంజుల భరత్ కుమార్, సురేందర్‌రెడ్డి, స్వర్ణలత, మురళీధర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, ప్రసాద్, మల్లయ్య, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా మోడల్ స్కూల్ వార్షికోత్సవం

ఖానాపురం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బుధరావుపేట ప్రభుత్వ మోడల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరక సునీత, వైస్‌ప్రిన్సిపాల్ రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం


మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాళీప్రసాద్

గీసుగొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ మామునూరులో విమానాశ్రయం మంజూరు చేసినందుకు ప్రధాని మోదీ చిత్రపటానికి ఊకల్ క్రాస్ రోడ్డు వద్ద బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ మాట్లాడారు. దశాబ్దాల చిరకాల వాంఛ వరంగల్‌లో విమానా శ్రయం బీజేపీతో సాధ్యమైందని హర్షం వ్యక్తంచేశారు. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ప్రధాని మోదీకి సాధ్యమని అన్నారు. గత పాలక ప్రభుత్వాలు ఆశలు చూపి నీరుగార్చాయన్నారు. బీజేపీ వరంగల్ అభి వృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. బీజేపీ పట్ల ప్రజలకు పూర్తి నమ్మకం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యుడు జాన్‌విక్రం, నాయకులు ములక ప్రసాద్, అరకట్ల ప్రవీణ్, కూతురు రాజు, సాంబరాజు, వెంకన్న, రాజిరెడ్డి, రాజశేఖర్, గిరిధర్, బాలరాజు, రాజేష్ పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలి

సంగెం, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి చెప్పారు. శనివారం మండలంలోని నల్లబెల్లి, నార్లవాయి, ముమ్మడివరం, బాల్‌నాయక్ తండల్లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో పార్టీ అభ్యర్థులను నిలబెట్టాలని పార్టీ నిర్ణయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి రమేష్, మార్కెట్ డైరెక్టర్లు అచ్చ నాగరాజు, నర్సింహనాయక్, మాజీజడ్పీటీసీ వీరమ్మ, నాయకలు కందకట్ల నరహరి, కిషోర్‌యాదవ్, ఆగపాటి రాజుగౌడ్, పాష, రవి, వెంకన్న పాల్గొన్నారు.

బాలునాయక్ తండాలో చేతిపంపు ప్రారంభం

రాయపర్తి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బాలునాయక్ తండాలో ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో వేసిన చేతిపంపును శనివారం ప్రతినిధులు లేతాకుల రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండావాసుల దాహాన్ని తీర్చేందుకు రూ.25వేల ఖర్చుతో చేతిపంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, బానోతు జగన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

రాయపర్తి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : నిరుపేద కుటుంబాలకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా ఉంటుందని వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా మారిన చిన్నారి దుబ్బరి రచనను పరామర్శించి, రూ.7 వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సైతం చిన్నారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎమ్డీ.అప్సర్ పాషా, ప్రసాద్ రావు, పరమేష్, నాగరాజు, సందీప్, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ సైనికుడికి సన్మానం

దుగ్గొండి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాచినపల్లికి చెందిన రిటైర్డ్ జవాన్ నాగరబోయిన రాజ్‌కుమార్‌ను శనివారం సన్మానించారు. రాజ్‌కుమార్ 18ఏళ్ల పాటు భారత సైన్యంలో జవాన్‌గా పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ పొంది స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ సైన్యంలో విశిష్ట సేవలందించినందుకు అభినందనలు తెలిపారు. సైన్యంలో పని చేయడం గ్రామానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మరోహిత్, గోవింద్ మురారి, కొలుగూరి కర్ణాకర్, ఎర్రెల్లి రాజు, మట్ట సదయ్య తదితరులు ఉన్నారు.

జాతీయ రహదారిపై గుంత పూడ్చివేత


మరమ్మతు పనులను పరిశీలిస్తున్న డీపీవో కల్పన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వర్ధన్నపేట రూరల్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిపై ఎర్రజెండా అంటూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి భారీ స్పందన వచ్చింది. శనివారం ఏకంగా నాలుగు శాఖల అధికారులు ఉదయం పరుగు పరుగున వచ్చి సమస్యను పరిశీలించి చకచకా పని పూర్తి చేశారు. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి (563) అధికారులతో మాట్లాడి అనుమతితీసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది అందుబాటులో ఉండగా, పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేయడంతో పాటు ఇతర సహకారాలు అందించగా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు జేసీబీ సహకారంతో గుంతను పైపు లైన్‌ను తీసి శాశ్వత మరమ్మతులు చేయగా, రోడ్డు స్థితి గతులను ఎప్పటికప్పుడు నేషనల్ హైవే అధికారులు అడిగి ఆరా తీశారు. మొత్తానికి నెల రోజులుగా పైపు లైను లీకేజీ కారణంగా రోడ్డు ధ్వంసమై ఆంధ్రజ్యోతి పత్రిక ద్వారా వెలుగులోకి రావడంతో అధికారులు సమస్యను పరిష్కరించడం పట్ల స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డీపీవో కల్పన, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈ ఫణీంద్ర, అదనపు ఎస్‌ఐ మేరుగు రాజు, ఎంపీవో ధనలక్ష్మి, సెక్రటరీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

• మునిసిపల్ కమిషనర్ జోనా

నర్సంపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : ఇంటి పన్నులు, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ జోనా కోరారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో శనివారం కార్యాలయ ఉద్యోగులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఎల్‌ఆర్‌ఎస్‌పై కూడా చర్చించారు. ఇంటి పన్ను మొండి బకాయిలను త్వరగా వసూలు చేయాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ 2020లో రూ.1000 చెల్లించి రషీదు పొందిన వారు సరైన డాక్యూమెంట్, ఈసీ మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సెంటర్‌లో ఇచ్చి లాండ్ రెగ్యులేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మేనేజర్ సంపత్‌కుమార్, జెఏవో రజిని, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్, టీవో రమ్యకృష్ణ, టీపీవో సంధ్యారాణి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

నర్సంపేట టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ మీన్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీం (ఎన్ఎంఎంఎస్) కు మండలంలోని మహేశ్వరం జడ్పీ హెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని పోగుల అక్షయ ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం స్వరూప శనివారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇంటర్ వరకు ప్రతీ ఏడాది రూ.12వేలు అందించనున్నట్లు చెప్పారు. ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన అక్షయను పలువురు అభినందించారు.

• చెన్నారావుపేట (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న బూర మానస, ఖైదం గీతాంజలి అనే విద్యార్థులు నేషనల్ మీన్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు హెచ్‌ఎం అబ్దుల్ సలీం శనివారం తెలిపారు. విద్యార్థులను ఎంఈవో బైరి సరళ, హెచ్‌ఎం అబ్దుల్ సలీం, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులను అభినందించారు. అలాగే ఉప్పరపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి చిలపాక ద్రాక్షాయణి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైందని హెచ్‌ఎం జయ తెలిపారు.

• గీసుగొండ (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయిలో నిర్వహించిన నేషనల్ మీన్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)కు శాయంపేట హవేలి జెడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి అల్లం రామ్ చరణ్ ఎంపికైనట్లు హెచ్‌ఎం సంపత్‌రావు శనివారం తెలిపారు.రామ్‌చరణ్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు సరిత, నుస్రత్‌ఆరా, పద్మశ్రీ, జ్యోతి, వనజ, శ్రీనివాస్, యాదగిరిచారి, ఖాజాపాష అభినందించారు.


ఎమ్మెల్యే యశస్వినీరెడ్డితో అభివృద్ధి సాధ్యం

రాయపర్తి, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మైలారంలో ఎస్సారెస్పీ కాలు పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ కూరుకుపోవడంతో రైతులకు నీటికి ఇబ్బంది కలిగే విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించడం తో సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజు, యాకూబ్‌రెడ్డి, గణేష్, మురళీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం

వర్ధన్నపేట, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) రిటైర్డ్ ప్రొఫెసర్ పి.ముత్తయ్య అన్నారు. శనివారం వర్ధన్నపేట నియోజక వర్గం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు వశపాక నర్సింహ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నర్సింహ చిత్రపటాలకు క్షీరాభిషేకంచేశారు. కార్యక్రమంలో బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లెల వీరస్వామి, ప్రజా సంఘాల నాయకులు జన్ను రాములు, జక్కి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం


నర్సంపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్సంపేట టౌన్, మార్చి 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఈవోగా ఎమ్డీ.అమీర్, ఎంఈవో, హెచ్‌ఎంగా ఎం.భవ్యశ్రీ, డీఈవో పీఏగా మనోజ్, తెలుగు టీచర్‌లుగా గీత, మహేష్, హిందీ టీచర్లుగా ముబీన్, తైసిన్‌లు, ఇంగ్లీష్ టీచర్లుగా స్పందన, చందనలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఈవో, హెచ్‌ఎం కొర్ర సారయ్య, రమేష్ కుమార్, శ్రీనివాస్, డి. రమేష్, ముదురు రమేష్ పాల్గొన్నారు.

• వర్ధన్నపేట రూరల్ (ఆంధ్రజ్యోతి): మండలంలోని ల్యాబర్తిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డీఈవోగా పబ్బోజు రుత్విక్, హెచ్‌ఎంగా సంఘ జయశ్రీ, పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల హెచ్‌ఎం బాలకిషన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో తోడ్పాటును ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిలాల్, రఘువీర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పబ్బోజు సునీత తదితరులు పాల్గొన్నారు.

• గీసుగొండ(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమ్మాల హైస్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. హెచ్‌ఎంగా కాయిత మహేష్, ఉపాధ్యాయులుగా రాహుల్, రాజేష్, చింటు, హర్షవైష్ణవి, చిట్టి, విన్సీ గణేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వేశ్వర్‌రావు, స్వర్ణలత, మాలతి, సాగర్, రాజిరెడ్డి, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చంద్రుగొండలో చోరీ

నెక్కొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చంద్రుగొండ గ్రామంలోని వ్యవసాయ కూలీ మహంకాళి రేణుక ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఎస్సై మహేందర్ శనివారం రాత్రి తెలిపారు. రేణుక రెండు రోజుల క్రితం (ఫిబ్రవరి 27) కుటుంబ సభ్యులతో కలసి గిసుగొండ మండలం గొర్రెకుంట గ్రామంలోని తన కూతురు ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లిందన్నారు. ఈ నెల 1వ తేదీన సాయంత్రం ఇంటికి చేరుకోగా, బీరువాల్లో ఉన్న ఏడున్నర తులాల బంగారు నగలు, 12 తులాల వెండి నగలు, రూ.29 వేల చోరీ జరిగినట్లు ఆమె గుర్తించిందన్నారు. బాధితురాలు రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. దొంగతనం జరిగిన ఇంట్లో క్లూస్ టీంతో కలసి పోలీసులు ఆధారాలు సేకరించారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య


శ్రీను (ఫైల్)

నెక్కొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెంకట్‌తండా గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి దరావత్ శ్రీనివాస్(42) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మహేందర్ శనివారం తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. శ్రీనివాస్ భార్య పద్మతో గత నెల 28 తేదీన సాయంత్రం కుటుంబ సమస్యలపై గొడవ పడ్డారు. దీంతో శ్రీనివాస్ మనస్తాపానికి గురై రాత్రి తొమ్మిది గంటల సమయంలో వ్యవసాయ బావి వద్ద క్రిమిసంహారక మందు తాగాడు. విషయం తెలుసుకున్న అతని బంధువులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 1వ తేదిన మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు

నెక్కొండ, మార్చి 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులను నిర్వహించి అక్రమ వ్యాపారం చేస్తున్న ఐదుగురు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి శనివారం తెలిపారు. పార్వతి కిరాణం షాపులో దాడులు నిర్వహించగా 20 కేజీల బెల్లం, 8 కేజీల పటికబెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే గుడుంబా విక్రయిస్తున్న వెంకటలక్ష్మి, లావణ్య, సారయ్య, సాయమ్మల నుంచి 40 లీటర్ల గుడుంబా స్వాధీన పర్చుకున్నట్లు చెప్పారు.

భార్య కాపురానికి రావడం లేదని...

గీసుగొండ, మార్చి 1(ఆంధ్రజ్యోతి) : భార్య కాపురానికి రావడం లేదని భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరియపురం శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మరియపురం గ్రామానికి చెందిన గొలమారి థామస్‌రెడ్డి (36) అదే గ్రామానికి చెందిన మంజులను నాలుగేళ్ల క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. అనంతరం వారికి ఒక బాబు జన్మించాడు. కాగా, కొద్ది నెలల క్రితం వారి మధ్య మనస్పర్థలు రావడంతో మంజుల తల్లిగారింటికి వెళ్లి అక్కడే ఉంటుంది. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన థామస్‌రెడ్డి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని సోదరి నీలిమమేరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేందర్ తెలిపారు.